NP – 078

6

# II Semester B.Sc./B.Sc. (FAD) Examination, August/September 2023
## (NEP Scheme)
## TELUGU
## Paper – II : Adhunika Sahitya Prakriyalu

Time : 2½ Hours Max. Marks : 60

***Instruction** : **All** questions are **compulsory**.*

I. ఈ క్రింది ప్రశ్నలకు సరి అయిన సమాధానాలు రాయండి. **(10×1=10)**

1) స్త్రీ వాద సాహిత్యమును ఏ యుగంలో తీవ్రతరం చేసారు ?

A) ఆధునిక యుగం B) ప్రాచీన యుగం

C) మధ్య యుగం D) రాతి యుగం

St Claret College LIBRARY Bangalore-560013

2) ఆధునిక ఆంధ్రంలో అందరినీ అలరించే ప్రక్రియ ?

A) కథానిక B) నవల

C) జానపదం D) విప్లవ కవిత్వం

3) మేక తోలు కప్పుకున్న వాతాపులు కూడా ? అన్నది ఎవరు ?

A) బోయి భీమన్న B) సుబ్బన్న

C) వెంకన్న D) బోయి రాజన్న

4) 'హరిజన నాయకుడు' నవలా రచయిత ?

A) ఎన్.జి. రంగా B) విశ్వనాథ్

C) అంబేద్కర్ D) నీలకంఠం

5) తెలుగు సాహిత్యం ఏ శతాబ్దం నుండి విరివిగా వర్ధిల్లింది ?

A) 16 వ శతాబ్దం B) 15 వ శతాబ్దం

C) 17 వ శతాబ్దం D) 13 వ శతాబ్దం

6) మహమ్మద్ ఆలీ, తెలుగులో రాసిన సాహిత్యం పేరు

A) మైనారిటీ వాద సాహిత్యం B) స్త్రీ వాద సాహిత్యం

C) ఆధునిక సాహిత్యం D) నవలా సాహిత్యం

7) శతకం అంటే ఎన్ని ?

A) 100 పద్యాలు B) 1000 పద్యాలు

C) 1500 పద్యాలు D) 200 పద్యాలు

8) శతక వికాసం ఏ శతాబ్దంలో ప్రారంభమైనది ?

A) 12 వ శతాబ్దం B) 13 వ శతాబ్దం

C) 16 వ శతాబ్దం D) 18 వ శతాబ్దం

9) దాశరథీ శతకమును రాసింది ఎవరు ?

A) దాశరథీ B) వేమన

C) సుమతీ D) కంచెర్ల గోపన్న

10) ధూర్జటి రాసిన శతకము యొక్క పేరు ఏమి ?

A) కాళహస్తీశ్వర శతకం B) భాస్కర శతకం

C) శృంగార శతకం D) దాశరథీ శతకం

II. ఈ క్రింది పద్యములలో **ఒకదానికి** భావమును రాయండి. **(1×6=6)**

1) స్వామి ద్రోహముఁజేసి యేనొకని గొల్వంబోతినో కాక నే
నీ మాటన్విన నొల్ల కుండితినొ, నిన్నే దిక్కుగాఁజూడనో
యేమీ ఇట్టి వృథాపరాధి నగు నన్నీ దుఃఖ వారాశి వీ
చీమధ్యంబున ముంచి యుంపఁదగునా శ్రీకాళహస్తీశ్వరా !

2) రాముడు ఘోరపాతక విరాముడు సద్గుణకల్పవల్లికా
రాముడు షడ్వికార జయరాముఁడు సాధుజనావనవ్రతో
ద్దాముఁడు, రాముడే పరమదైవము మాకని మీయడుంగుఁగెం
దామరలే భజించెదను, దాశరథీ కరుణాపయోనిధీ !

III. ఈ క్రింది ప్రశ్నలలో **నాల్గింటిని** రాయండి. **(4×6=24)**

1) ఆరంభ తెలుగు నవలా రచయిత్రులు ఎంత మంది ? వారి గురించి రాయండి.

2) 'దళిత సాహిత్యం' ఏ విధంగా చైతన్యాన్ని పొందింది ?

3) వర్ణాంతర వివాహాలను ప్రోత్సహించే సాహిత్యాన్ని పరిచయం చేయండి.

4) ప్రాంతీయ వాద పుట్టుక మరియు నేపథ్యమును గురించి వివరించండి.

5) తెలుగులో మైనారిటీ వాద సాహిత్యాన్ని గురించి రాయండి.

6) శతకం అంటే ఏమిటి ? శతకముల గురించి సంక్షిప్తముగా రాయండి.

IV. ఈ క్రింది వానిలో **రెండింటిని** రాయండి. **(2×10=20)**

1) శతక సాహిత్య లక్షణాలను గురించి విశదీకరించండి.

2) దళిత సాహిత్యమునకై ఎనలేని కృషి చేసిన వారిని గురించి రాయండి.

3) ఆధునిక నవలా రచయిత్రుల గురించి విశదీకరించండి.

4) మీ పాఠ్యభాగము ఆధారముగా దాశరథీ శతకము యొక్క భక్తి భావమును రాయండి.